
తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


## ఫతుల్లగూడ జంతు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్



**అక్షర గళం, హైదరాబాద్:**
ఎల్బీ నగర్ జోన్ పరిధిలోని ఫతుల్లగూడ జంతు సంరక్షణ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డా. టి. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ), డా. సిహెచ్. రవి చంద్ర జంతు జనన నియంత్రణ, యాంటీ రేబీస్ టీకాలు, ప్రత్యేక కుక్కల పట్టివేత డ్రైవ్, షెల్టర్ నిర్వహణపై వివరించారు. వీధి కుక్కల కేర్ సెంటర్ ల నిర్మాణానికి భూమి గుర్తించాలని అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు.



## మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- సీనియర్ నాయకులు రాగ్య నాయక్**

**ఆమనగల్లు, జనవరి 20 (అక్షర గళం):**
త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగ్య నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు చంద్రయాన్ పల్లి తండాలో సీనియర్ నాయకులు రాగ్య నాయక్ అధ్వర్యంలో తండా మహిళాలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్, బీజేపీ పాలనలో మున్సిపాలిటీలను విస్మరించారన్నారు. తమ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి అభివృద్ధికి అండగా నిలవాలని రాగ్య నాయక్ కోరారు. కార్యక్రమంలో తండా నాయకులు గోపాల్ నాయక్, శ్రీధర్ నాయక్, హర్యా నాయక్, రవి, రాజు, రమేష్, చందర్, సాగర్, శ్రీను, చిన్న, గోపాల్, రాజు తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్**

**వెల్దండ జనవరి 20 (అక్షర గళం):**
ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. యువత ఒకరిపై ఆధార పడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న



ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు వెల్దండ మండల పరిధిలోని గాన్ గట్టు తండాకు చెందిన కోర్ర రాహుల్ వెల్దండ మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ మెస్ హోటల్ ను సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా మహేష్ ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కుందారం తండా సర్పంచ్ గన్యా నాయక్ గాన్ గట్టు తండా సర్పంచ్ మౌనిక లచ్చిరాం నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య తిరుపతి రెడ్డి మట్ట భరత్ గౌడ్ రవి నాయక్ రమేష్ నాయక్ సూర్య కుమార్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తా...

**బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య**

**వెల్దండ జనవరి 20 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కర్నె కంటి వెంకయ్య అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల



మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి కర్నెకంటి వెంకయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు బాధితునికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ మాజీ ఎంపీటీసీ లింగం వార్డు నెంబర్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ సింగ్ నారాయణరెడ్డి గణేష్ పిల్లి సురేష్ పిల్లి శ్రీను వెంకటయ్య మల్లయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- డీసీహెచ్ అనురాగి రెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 20 (అక్షర గళం):**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని రంగారెడ్డి జిల్లా డీసీహెచ్ డాక్టర్ అనురాగి రెడ్డి ఆరోగ్య సిబ్బందిని సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, రోగుల వివరాలను స్థానిక వైద్యులతో సమీక్ష నిర్వహించి డీసీహెచ్ అనురాగి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యరంగంను బలోపేతం చేస్తు ప్రజా సంక్షేమమే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మేరకు వైద్యులను, సిబ్బందిని, మందులను కూడా అందుబాటులో ఉంచామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఆసుపత్రిలోని పలు రికార్డులతో పాటు ల్యాబ్, ఫార్మసీ, వార్డులను పరిశీలించారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సేవలందించాలన్నారు. ల్యాబ్ లో పరీక్షలు, ఫార్మసీ మందుల నిల్వలు, అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో అన్ని సేవ కార్యక్రమాల్లో ముందంజ ఉండాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు నాగరాజు, మైమున బేగం, జయశ్రీ, మంజులాదేవి



మరియు హెచ్ఎమ్ఓ తిరుపతి రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గెలిచే వారికే కాంగ్రెస్ నుంచి అవకాశం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 20 (అక్షర గళం):**
త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే సత్తా ఉన్న వారికే కాంగ్రెస్ పార్టీ నుంచి బీ ఫాం అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమనగల్లు మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతారని, రాష్ట్రాన్ని మళ్లీ అప్పులపాలు చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం నెరవేర్చామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు. కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట



నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, సర్పంచ్ మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, ఖలీల్, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, చెన్నారెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎనఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, మెకానిక్ బాబా, అబ్దుల్ ఖాదర్, ఖాదర్ ఖాద్రి, నాజర్, దేవరశెట్టి మహేష్, శేఖర్ గౌడ్, కాలే మల్లయ్య, శ్రీధర్ నాయక్, రాగ్య నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**- 108 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ సయ్యద్**

**- ఈఎంఈ రాజబాబు**

**ఆమనగల్లు, జనవరి 20 (అక్షర గళం):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందిస్తున్న 108 అంబులెన్సు సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 108 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ సయ్యద్, ఈఎంఈ రాజబాబు లు అంబులెన్స్ లోని వైద్య పరికరాలు, వాటి పనితీరు, మందులను పరిశీలించారు. వైద్య పరికరాల స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించారు. నెలవారీగా నమోదయ్యే కేసుల సగటుపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణమే సేవలు



అందించేలా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ లను ప్రసవ సమయంలో తప్పనిసరిగా అంబులెన్స్ లోనే ఆసుపత్రికి తరలించేలా క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీ సేవలు, పాము కాటు వంటి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. రికార్డులు పరిశీలించిన అనంతరం సిబ్బంది పనితీరును అధికారులు అభినందించారు. అదేవిధంగా 102 అమ్మ ఒడి వాహనం సంబంధిత అధికారి ప్రదీప్ వాహన తనిఖీలు రికార్డులు పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో ఈఎంటి కళ్యాణ్, పైలెట్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.







## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనేది ప్రధాన లక్ష్యం..

**కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు**

**జవహర్నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివ శంకర్**

**కీసర, జనవరి 20, (అక్షర గళం):**
రోడ్డు భద్రతపై అవగాహన పెంచి, ప్రాణాలను కాపాడటం, సురక్షితమైన, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించి, ప్రమాదాలను అరికట్టాలనేది ప్రధాన లక్ష్యం కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, జవహర్నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివ శంకర్‌లు అన్నారు. కీసర డివిజన్ పరిధిలోని ప్రధాన చౌరస్తా లో జాతీయ రోడ్డు భద్రతా అరైవ్ లైవ్-2026 మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడిపే వారిలో ప్రవర్తనా మార్పు తీసుకురావడం లక్ష్యంగా "యాంటీ డ్రంక్ డ్రైవ్ క్యాంపెయిన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. వేగానికి సంబంధించిన ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాన్నారు. సీట్ బెల్టు, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం ఉండదన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడం కోసమే రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కీసర సిఐ అన్నారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల వాహనాలు నడిపే వారు, రోడ్డుపై వెళ్లే వారు క్షేమంగా ఉంటారని చెప్పారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ ట్రాఫిక్ యోధులుగా ప్రతిఒక్కరూ మారాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని గుర్తు చేశారు. రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాల్లో తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాల అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. అదే విధంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, "డ్రంక్ డ్రైవ్ ఒక్క వ్యక్తి జీవితానికే కాదు, మొత్తం కుటుంబ భవిష్యత్తును నాశనం చేస్తుంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్సైలు హరిప్రసాద్, నాగరాజు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

